
teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
ములుగు | సంపుటి : 03 | సంచిక : 121 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 26 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## త్వరలోనే డీఎస్సీ పరీక్ష ఫలితాల విడుదల
### ముమ్మరంగా అధికారుల కసరత్తు




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) 2024 పరీక్షలు పూర్తైన సంగతి తెలిసిందే. ఇప్పటికే డీఎస్సీ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక అన్సర్ కీ కూడా విడుదలైంది. ఆగస్టు 13న రెస్పాన్స్ షీట్లు, ప్రిలిమినరీ కీని విద్యాశాఖ విడుదల చేసింది. ఆగస్టు 20వ తేదీతో అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసింది. ఎన్నడూలేనిది

మిగతా 2 లో



## వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరన యోచనలో సర్కార్




**నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలో 10,954 గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గతంలో వీఆర్ఓ, వీఆర్ఏ లుగా పని చేసిన వారిని ఈ వ్యవస్థలో భాగం చేయాలని, ఇందుకోసం వారికి పరీక్ష పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రద్దు అయిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించడానికి ప్రభుత్వం సిద్ధం అయింది.**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): అందుబాటులో ఉండే గ్రామ రెవెన్యూ అధికారి లేదా గ్రామ రెవెన్యూ సహాయక అధికారులుగా పని చేసిన వారిని వినియోగించుకోవాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అభ్యర్థులు లేని సమయంలో కొత్త నోటిఫికేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రణాళిక చేస్తున్నట్లు సమాచారం. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి అవకాశం కల్పించగా మిగిలిన పోస్టులను కొత్త నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసే యోచనలో ఉన్నట్లు రెవెన్యూ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వీఆర్ఓ, వీఆర్ఏలకు పరీక్ష నిర్వహించి అందులో మెరిట్ సాధించిన వారికి అవకాశం కల్పిస్తారు. ఇందులో ఉద్యోగాలు

మిగతా 2 లో



## రాష్ట్రంపై అల్పపీడన ప్రభావం
### రాగల ఐదురోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు



**తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్న సిద్దిపేట జిల్లాలో భారీ వర్షాలు కురవగా పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాపాతం రికార్డయ్యింది. మరో వైపు రాగల ఐదురోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది.**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): ఆదివారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. పలుచోట్ల గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని

మిగతా 2 లో

## మహిళలపై నేరాలకు కఠిన చట్టాలను చేస్తున్నాం
### ట్రైనీ డాక్టర్ అత్యాచారం నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు



న్యూ ఢిల్లీ, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): మహిళలపై నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు చట్టాన్ని మరింత పటిష్ఠంగా, కఠినతరం చేస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. ఆదివారం మహారాష్ట్ర జల్గావ్‌లోని లఖపతి దీదీ సదస్సులో ఏర్పాటు చేసిన సభకు మోడీ హాజరై ప్రసంగించారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన నేపథ్యంలో జనాల ఆగ్రహావేశాల మధ్య ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. నేరస్థులను వదిలిపెట్టబోమని వారిని రక్షించే వారిని కూడా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, పోలీసు శాఖలు ఇలా ఎవరి ప్రమేయం ఉన్నా వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు వస్తూ పోతూనే ఉంటాయి. ముందు మహిళలను మనం కాపాడుకోవాలి. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలపై జరిగే అఘాయిత్యాలకు

మిగతా 2 లో

## హైదరాబాద్ నగరంలో హాట్ టాపిక్‌గా హైడ్రా
### హైడ్రా దూకుడుతో అక్రమ కట్టడాల వారి గుండెల్లో గుబులు



హైదరాబాద్, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో హైడ్రా హాట్ టాపిక్‌గా మారింది. అక్రమంగా నిర్మించిన కట్టడాలను ఈ హైడ్రా కూల్చి వేస్తున్నది. ఈ క్రమంలో పలు సంస్థలు, నిర్మాణాలకు ఇప్పటికే హైడ్రా నోటీసులు జారీ చేసింది. హైడ్రా దూకుడుతో నగరంలోని అక్రమ కట్టడాలు చేసిన వారి గుండెల్లో గుబులు మొదలైంది. ఈ క్రమంలో గత 20 రోజులుగా నగర వ్యాప్తంగా చేపట్టిన కూల్చివేతలపై

మిగతా 2 లో

## రాష్ట్రంలో హైడ్రా హైడ్రామా..?
### వాల్మీకి స్కాంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల పాత్ర ఉంది
### స్కామ్ డైవర్ట్ చేయడం కోసమే రాష్ట్రంలో హైడ్రా
### హైడ్రాపై తీవ్ర ఆరోపణలు గుప్పించిన కేటీర్



హైదరాబాద్, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): కర్ణాటకలో జరిగిన వాల్మీకి స్కాంలో తెలంగాణలో కాంగ్రెస్ నాయకుల పాత్ర ఉందని ఆ స్కామ్ ను డైవర్ట్ చేయడం కోసమే రాష్ట్రంలో హైడ్రా హైడ్రామా చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ట్విట్టర్ ఓ వీడియోను విడుదల చేసిన కేటీఆర్. ఆ వీడియోలో ఇలా చెప్పుకొచ్చారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య డైరెక్ట్‌గా ఇరుక్కున్న ఎస్టీ కార్పొరేషన్ డెవలప్మెంట్ రూ. 187 కోట్ల నిధుల తరలింపు కుంభకోణంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకుల అకౌంట్లలోకి రూ. 45 కోట్ల నిధుల తరలించారని చెప్పుకొచ్చారు. నేరుగా తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఈ స్కాం తో సంబంధం ఉందని ఇది నిరూపితమైతే కర్ణాటక ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇరుకున పడుతుందని రాష్ట్రంలోని ఓ మీడియా సంస్థ బిజినెస్ పేరుతో ఉన్న అకౌంట్లకు డబ్బులు పంపారని ఈ వార్తలను తెలుగు మీడియా చూపించకుండా చర్యలు తీసుకున్నారని, ఇందులో భాగంగా అక్రమ కట్టడాల కూల్చివేతలు అంటూ హైడ్రా పేరుతో హై డ్రామా నడుపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## రెవెన్యూ శాఖ అధికారులపై మంత్రి పొంగులేటి ఫైర్
### పనితీరు బాలేకపోతే చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు



హైదరాబాద్, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. సబ్ రిజిస్ట్రార్లు, డీఐజీలు, జాయింట్ డీజీలు, ఐజీ, అదనపు ఐజీ స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా సమావేశంలో రెవెన్యూ శాఖ అధికారులపై మంత్రి కోపడ్డారు. పలువురి అధికారుల పనితీరు బాలేదని మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా

మిగతా 2 లో



## తెలంగాణలో పార్టీ బలోపేతంపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్
### ఈ నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పార్టీ బలోపేతంపై టీడీపీ చీఫ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్ వేదికగా పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పార్టీ జిల్లా, మండల కమిటీలు అన్నీ

మిగతా 2 లో

## రాష్ట్రంలో కులగణన పూర్తి చేస్తాం :మంత్రి పొన్నం




హైదరాబాద్, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రంలో కులగణన పూర్తి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ మసబ్ ట్యాంక్ ఆడిటోరియంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో

## ప్రారంభంకానున్న సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ
### ఈ ఏడాది నుంచి అడ్మిషన్లు షురూ
### జాకారం వైటీసీలో క్లాసుల నిర్వహణకు ఏర్పాట్లు
### సెప్టెంబర్ 15 తర్వాత తరగతులు ప్రారంభం

ములుగు, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లో ఎట్టకేలకు వచ్చే నెల నుంచి క్లాసులు ప్రారంభంకానున్నాయి. ఈ ఏడాది బీఏ ఇంగ్లిష్ (ఆనర్స్), బీఏ ఎకనామిక్స్ (ఆనర్స్) లో ప్రవేశాల కోసం అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో

మిగతా 2 లో







## ఏటా సీఎం కప్ పేరుతో ఆటలపోటీలు
### అక్టోబరు 2న శ్రీకారం చుట్టాలని సర్కార్ ప్లాన్

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): సహజంగా ఫుట్ బాల్ ప్లేయర్ అయిన సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించాలి పై ఫోకస్ పెట్టారు. ఇప్పటి నుంచి ఏటా సీఎం కప్ పేరుతో ఆటలపోటీలను నిర్వహించాలని భావిస్తున్నారు. అందుకు ఈ ఏడాది అక్టోబరు 2న శ్రీకారం చుట్టాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పక్షం రోజుల పాటు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో

మిగతా 2 లో

# రాష్ట్రంపై అల్పపీడన ప్రభావం



**మొదటి పేజీ తరువాయి**

ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలుపడే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో 7.5 సెంటీమీటర్లు, సిద్దిపేట అర్బన్‌లో 6.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

# వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరన యోచనలో సర్కార్

**మొదటి పేజీ తరువాయి**

మిగిలితే వాటిని కొత్త నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. వీఆర్ఓ, వీఆర్ఏ లకు తప్పనిసరిగా ఇంటర్ లేదా డిగ్రీ అర్హత ఉంటేనే పరీక్ష రాయడానికి అర్హులుగా సూచించారు. ఈ ఉద్యోగాలకు 18 నుంచి 44 వయసు గల వారు అర్హులు. అయితే ప్రజెంట్ ఈ తెలంగాణ వీఆర్ఓ నోటిఫికేషన్ 2024 ఇంకా విడుదల కాలేదు.

# మహిళలపై నేరాలకు కఠిన చట్టాలను చేస్తున్నాం : ప్రధాని

**మొదటి పేజీ తరువాయి**

సంబంధించి మహిళల కోసం కొత్త నిబంధనలను రూపొందించాం. ఆదివారం రోజున నేను దేశంలోని ప్రతి రాజకీయ పార్టీకి మరోసారి చెబుతున్నాను. మహిళలపై నేరం క్షమించరాని పాపమని రాష్ట్ర ప్రభుత్వాలు తెలుసుకోవాలి. దోషి ఎవరైనప్పటికీ, అతన్ని విడిచిపెట్టకూడదు. దోషికి సాయం చేసే వారిని వదిలి పెట్టం. ఆసుపత్రి, పాఠశాల, కార్యాలయం లేదా పోలీసు వ్యవస్థ ఏదైనా ఏ స్థాయిలో నిర్లక్ష్యం జరిగినా అన్నింటినీ లెక్కిస్తాం అని ప్రధాని హెచ్చరించారు. ప్రధాని మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం కొత్త చట్టాలను రూపొందిస్తున్నాం. గతంలో ఎఫ్ఐఆర్‌లు నమోదు కాలేదని ఫిర్యాదులు వచ్చాయి. బీఎన్ఎస్ లో అనేక సవరణలు చేశాం. మహిళ పోలీసు స్టేషన్‌కు వెళ్లకూడదనుకుంటే, ఆమె ఇ-ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయవచ్చు. ఇ-ఎఫ్ఐఆర్‌ను ఎవరూ మార్చలేరు. ప్రస్తుతం బీఎన్ఎస్ లో సవరణలు చేశాం. మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర అండగా ఉంటుంది. అని వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్ నగరంలో హాట్ టాపిక్‌గా హైడ్రా

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వానికి హైడ్రా రిపోర్ట్ అందించింది. ఈ రిపోర్టు ప్రకారం ఇప్పటి వరకు 18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు హైడ్రా తెలిపింది. ఇందులో పల్లంరాజు, సునీల్‌రెడ్డి కట్టడాలు, చింతల్ బీఆర్ఎస్ నేత రత్నాకర్‌రాజు, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్‌రావు, ప్రో కబడ్డీ యజమాని అనుపమ కట్టడాలు, హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ వంటి కట్టడాలను కూల్చి వేసినట్లు రిపోర్ట్‌లో తెలిపింది. అలాగే లోటస్‌పాండ్, మన్సూరాబాద్, బంజారాహిల్స్, బీజేఆర్‌నగర్, గాజులరామారం, అమీర్‌పేట్‌లో పలు నిర్మాణాలకు కూడా నేలమట్టం చేసినట్లు హైడ్రా ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో తెలిపింది.

# రెవెన్యూ శాఖ అధికారులపై మంత్రి పొంగులేటి ఫైర్

**మొదటి పేజీ తరువాయి**

భూముల మార్కెట్ విలువ పెంపుపై సమావేశంలో చర్చ జరిగింది. ఉద్యోగుల సమస్యలు, బకాయిలతోపాటు పలు అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలపై అధ్యయనం కోసం అధికారులు ఇటీవలే వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. వారు తెచ్చిన నివేదికలను మంత్రి పరిశీలించారు.

క్షమించేదే లేదు. అధికారులు తప్పు చేస్తే క్షమించేది లేదు. రెవెన్యూ వ్యవస్థకు మంచి పేరు తీసుకురండి. మానవత్వంతో విధులు నిర్వహించండి. ఎవరిమీద నాకు కోపం లేదు. ప్రభుత్వం స్థలాన్ని పేదవాడికి ఇవ్వాలి. ప్రభుత్వ భూములను బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే ఎంతటి వారినైనా సహించేదిలేదు. అన్ని శాఖల వారీగా నిరంతరం సమీక్ష నిర్వహిస్తుంటా. పదోన్నతుల విషయంలో ఎవరి ప్రమేయంగానీ, పైరవీలుగానీ అవసరం లేదు. అన్ని నేనే చూసుకుంటా. అన్ని శాఖల వారిలా నేను కాదు చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాను. రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల తీరుపై సిగ్గుపడుతున్నా. రాబోయే రోజుల్లో అధికారులంతా తలెత్తుకునేలా చేస్తా. ప్రమోషన్ల కోసం రాజకీయ నాయకుల మద్దతు తీసుకొచ్చినా వృథా ప్రయాసే. మీ రాజకీయ నాయకుడికి సంబంధించిన లేఖ తీసుకొస్తే నవ్వుతా. ఎవరైతే ఈ శాఖకు మంచి పేరు తెస్తే వాళ్ళని గుర్తిస్తా. తెలిసి తెలియన్నట్టు నటిస్తే సీరియస్ యాక్షన్ తీసుకుంటా" అని మంత్రి పొంగులేటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

# ఏటా సీఎం కప్ పేరుతో ఆటలపోటీలు

**మొదటి పేజీ తరువాయి**

పోటీలు నిర్వహించే యోచనలో ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలైన క్రీడాకారులను ఒలంపిక్స్ కు పంపించేందుకు శిక్షణ బాధ్యతలను తీసుకోనుంది. దీనికి సంబంధించి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి అధికారిక ప్రకటన చేస్తారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి.

యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీలో ట్రైనింగ్

స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటుపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. దానికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీగా పేరు పెట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే సీఎం కప్‌లో విజేతలైన క్రీడాకారులకు యంగ్‌ఇండియా వర్సిటీలో అడ్మిషన్లు ఇచ్చి, ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అందుకు కావాల్సిన ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. ప్రపంచ దేశాల్లోని స్పోర్ట్స్ వర్సిటీలకు దీటుగా స్టేట్ స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేయాలని సీఎం భావిస్తున్నారు. అందుకు దక్షిణ కొరియాలోని స్పోర్ట్స్ వర్సిటీని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

ఫోర్త్ సిటీ దగ్గరలోనే వర్సిటీ

ఫ్యూచర్ సిటీ సమీపంలోనే స్పోర్ట్స్ వర్సిటీని నెలకొల్పాలని సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆ ప్రాంతంలో అభివృద్ధితో పాటు, అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గర ఉండటం వల్ల రవాణా సౌకర్యం ఈజీగా ఉండనుంది. భవిష్యత్‌లో ఒలింపిక్స్ నిర్వహించే విధంగా వర్సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియాలు, కాంప్లెక్స్ నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు.

# ప్రారంభంకానున్న సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ

**మొదటి పేజీ తరువాయి**

అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టారు. కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ-2024) లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నారు. సెప్టెంబర్ 15 తర్వాత క్లాసులు స్టార్ట్ అవుతాయని ఆఫీసర్లు చెబుతున్నారు. ములుగు జిల్లా జాకారాం వైటీసీ బిల్డింగ్‌లో తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే 335 ఎకరాల ప్రభుత్వస్థలాన్ని కేటాయించగా కేంద్ర ప్రభుత్వం రూ.889 కోట్ల నిధులను విడుదల చేసింది.




**2023లో పార్లమెంటు ఆమోదం**

రాష్ట్రంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు 2014లోనే అడుగులు పడ్డాయి. పదేళ్ల కిందట రాష్ట్ర విభజన చట్టంలో గిరిజన యూనివర్సిటీల ఏర్పాటును పొందుపర్చారు. 2023 అక్టోబర్ 1న పాలమూరు పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ ట్రైబల్ యూనివర్సిటీని ఆదివాసీల ఆరాధ్యదైవాలు సమ్మక్క సారక్కల పేరుతో ములుగు జిల్లాలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత డిసెంబర్ 7న లోక్‌సభలో ట్రైబల్ యూనివర్సిటీ బిల్లు ఆమోదం పొందింది. నిరుడు డిసెంబర్ 13న రాజ్యసభ ఆమోదం తెలపగా ఆ వెంటనే డిసెంబర్ 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయడంతో ట్రైబల్ వర్సిటీకి చట్టబద్ధత లభించింది. 2024 మార్చి 8న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కిషన్ రెడ్డి, సీతక్క, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫీసర్లతో కలిసి ములుగు జిల్లాలోని జాకారం వైటీసీ బిల్డింగ్‌లో తాత్కాలిక క్యాంపస్‌ను ప్రారంభించారు. ములుగు మండలం జాకారం యూత్ ట్రెయినింగ్ సెంటర్ (వైటీసీ) లో తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2024 విద్యా సంవత్సరం సెప్టెంబరు నుంచి క్లాసులు ప్రారంభించేందుకు అడ్మిషన్ ప్రక్రియ మొదలైంది. ప్రస్తుతానికి బీఏ ఇంగ్లిష్ (ఆనర్స్), బీఏ ఎకనామిక్స్(ఆనర్స్) లో మాత్రమే అడ్మిషన్లు ఇస్తున్నామని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ గైడ్‌లైన్స్ ప్రకారం రెండు గ్రూపులలో కలిపి 64 మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇవ్వనున్నారు. అడ్మిషన్ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే చేపడుతున్నారు. రాష్ట్రానికి చెందిన గిరిజన విద్యార్థులకు 33 శాతం రిజర్వేషన్ ఉంటుంది. యూజీసీ నిబంధనల మేరకు అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవేశ అవకాశం కల్పించారు. దీనికోసం www.ssctu.ac.in ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోనే క్లాసులు నిర్వహిస్తారు. ఇక్కడి నుంచే ప్రొఫెసర్లు వచ్చి బోధన చేస్తారు.

జాకారం వైటీసీలో ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం

సెప్టెంబరులో క్లాసులు నిర్వహించడానికి జాకారం వైటీసీలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. క్లాస్ రూములు, లైబ్రరీతో పాటు విద్యార్థులకు వేర్వేరుగా హాస్టల్ ఫెసిలిటీస్, టాయిలెట్స్, కిచెన్ వంటి సౌకర్యాలు కల్పించే పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం పనులు కొనసాగుతుండటంతో వైటీసీ బిల్డింగ్‌ను ఇంకా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫీసర్లకు అప్పగించలేదని ములుగు ట్రైబల్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ వంశీ తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు కౌన్సెలింగ్ పూర్తి చేసి క్లాసులు ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఎంజేపి కార్యదర్శిని కలిసిన మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్

## గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించాలి :చంద్ర ప్రకాష్

హైదరాబాద్ ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకంక్షలు తెలిపిన హన్మకొండ జిల్లా శాయంపేట మండల మాజీ ఎంపీపీ బాసని చంద్ర ప్రకాష్,

ఈ సందర్భంగా చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల పైన ఆధారపడి ఉందని వారికి నాణ్యమైన విద్య అందించడానికి తమరు ఎల్లవేళలా కృషిచేయాలని, అంతే కాకుండా ప్రతీ గురుకులంలో లైబ్రరీలు ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు అవసరమయ్యే అన్ని పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, గురుకులలకు ప్రస్తుతం సొంత భావనలు చాలా చోట్ల లేవు, అందువల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి గురుకులాల



సమస్యలను తక్షణమే తొలగించేలా తమరు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా తమరు పూర్తి స్థాయి-ంలో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ సందర్భంలో చంద్ర ప్రకాష్ ఇచ్చిన వినతి పత్రం పై మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి సైదులు స్పందించి నేను కూడా గురుకులాల్లో చదువుకున్న విద్యార్థినీ, నిరుపేద కుటుంబంలో గడిపి ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్న, కాబట్టి విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాటి పరిష్కార మార్గం చూడడానికి మరియు నేరుగా నాకు సమస్యలు తెలిసేలా వారి వాట్స్ అప్ గ్రూప్ లలో నన్ను కూడా జాయిన్ చేయమని చెప్పడం జరిగింది అని అన్నారు. దీని ద్వారా ప్రతీ విషయం నా దృష్టిలో ఉండి తక్షణ పరిష్కారం ఉంటుంది అని అన్నారు. గురుకులాల సమస్యలపై వాటి పరిష్కార మార్గాల పై సానుకూలంగా స్పందించిన కార్యదర్శి సైదులుకి ధన్యవాదాలు తెలియజేసిన మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్.

# త్వరలోనే డీఎస్సీ పరీక్ష ఫలితాల విడుదల

**మొదటి పేజీ తరువాయి**

ఈ సారి ఏకంగా 28,500 అభ్యంతరాలు వచ్చినట్టు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో పరీక్ష రాసిన అభ్యర్థులు ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయా అని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న అభ్యర్థులకు అధికారులు తీపికబురు చెప్పారు. డీఎస్సీ రాత పరీక్ష ఫలితాలను త్వరలోనే విడుదల చేసేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్కారు బడుల్లో 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి జూలై 18 నుంచి ఆగస్టు 13 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.45 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీఎస్సీలో అడిగిన ప్రశ్నలపై వచ్చిన 28 వేలకుపైగా అభ్యంతరాలు పరిశీలించేందుకు సబ్జెక్టు నిపుణుల కమిటీని విద్యాశాఖ ఏర్పాటు చేసింది. ఒక్కో ప్రశ్నపై పలువురు అభ్యంతరం తెలపడంతో వాటి సంఖ్య వేలల్లో ఉందని, సబ్జెక్టు నిపుణుల పరిశీలన అనంతరం ఆగస్టు నెలాఖరులో తుది ఆన్సర్ కీ వెల్లడిస్తామని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాతే ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ నెలలో జిల్లాల వారీగా మెరిట్ జాబితా వెల్లడి చేయనున్నారు. ఈ మేరకు మెరిట్ జాబితా జారీ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కులగణన పూర్తి చేస్తాం :మంత్రి పొన్నం

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో బీసీల పాత్ర మరువలేనిదని తెలిపారు. ఈ విషయంలో ఆయన అందరినీ అభినందించారు. బీసీలు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజు చెప్పానని గుర్తు చేశారు. మళ్లీ చెబుతున్నా తెలంగాణలో కులగణన పూర్తి చేస్తామన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బలహీనవర్గాల న్యాయవాదులు ఏకం కావాలని, జీవితం సార్థకం కావాలంటే హక్కుల కోసం పోరాడాలని మంత్రి పిలుపునిచ్చారు.

# తెలంగాణలో పార్టీ బలోపేతంపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

రద్దు చేశారు. త్వరలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటనతో పాటు నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ముందు సభ్యత్వాలపై ఫోకస్ చేయాలని ముఖ్య నేతలను చంద్రబాబు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తోన్న నేపథ్యంలో పార్టీని గ్రౌండ్ లెవెల్ నుంచి బలోపేతం చేయాలని సూచించారు. ఎక్కువ సభ్యత్వాలు చేసిన నేతలకే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయడం కోసం ఇకపై ప్రతినెలలో రెండు రోజులు రాష్ట్రానికి వస్తానని బాబు హామీ ఇచ్చారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

జిల్లా పర్యటనలో భాగంగా రామప్ప సరస్సు, హరిత కార్టేజ్ లను సుందరికరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో



ఇరిగేషన్ సిఈ విజయ భాస్కర్, జెడ్పీ సి ఈ ఓ సంపత్ రావు, డి ఎం అండ్ హెచ్ అప్పయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యలను నిందించడం తగదు

**ఏ నేతలకు "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " విజ్ఞప్తి.**

**ఏ కొందరు స్వలాభం కోసం మాట్లాడుతున్నారనే అనుమానం వస్తోంది.**

హైదరాబాద్, కొంతమంది నేతలు చెరువుల ఆక్రమణదారులకు వత్తాసు పలికేలా హైడ్రా చర్యలను తప్పుపట్టడం సమర్ధనీయం కాదని, అవసరం అయితే "హైడ్రా" కు మరింత చట్టబద్ద హక్కులు దక్కేలా కృషి చేయాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేసింది. దశబ్దాలుగా వేల చెరువులు అన్యాక్రాంతం, ఆక్రమణలు జరిగి హైదరాబాద్ మహానగరం చినుకు పడితే వరద బీభత్సాలు జరుగుతున్న వైనం నాయకులు మరిచిపోవడం హాస్యాస్పదమన్నారు. నగర వరద భయాన్ని నిలువరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన "హైడ్రా" ను నిందించడం వారి పర్యావరణ అవగాహన లోపానికి నిదర్శనమని కౌన్సిల్ ఆరోపించింది. ఈ మేరకు ఆదివారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, గౌరవ కన్వీనర్ ముదిగొండ త్యాగరాజు తదితరులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆలస్యంగా నైనా తెలంగాణ ప్రభుత్వం దశబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు అసలు కారణం చెరువుల ఆక్రమణ అన్న వాస్తవం గుర్తించి రేవంత్ రెడ్డి సర్కార్ "సమర్ధ ఐపీయస్ అధికారిగా పేరున్న ఆవుల వెంకట రంగనాథ్ ను హైడ్రా కు కమీషనర్ గా నియమించి చెరువుల ఆక్రమణలు కూల్చివేయడం సమర్ధనీయమే అయినా హైడ్రా పై కొన్ని పార్టీలు స్వలాభం కోసం నిందలు వేయడం తగదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా విస్తరించాల్సిన ఒక అద్భుత వ్యవస్థ హైడ్రా అని కౌన్సిల్ నాయకులు పేర్కొన్నారు. నిన్నటి వరకు జనాన్ని ఆకట్టుకునేందుకు, మభ్యపెట్టేందుకు "స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ హైదరాబాద్ " లాంటి పదాలను ఉచ్చరించిన నేతలు- వారి ప్రభుత్వాలు పర్యావరణ స్వచ్ఛతను కాపాడే హైడ్రా కార్యకలాపాలను అడ్డుకొనేలా మాట్లాడటాన్ని కౌన్సిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా రూపకల్పన తో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేసి అద్భుత నేతగా పేరు దక్కించున్నారని కొనియాడారు. అంతేగాక హైడ్రా కు మరిన్ని అధికారాలతో స్వయంప్రతి పత్తి కల్పించాలని కౌన్సిల్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. చెరువుల భూ ఆక్రమణ దారులకు వత్తాసు పలికి సామాజిక నైతికత కోల్పోవద్దని, నిజంగా కూల్చివేతల్లో పొరపాటు జరిగితే రెండింతలు నష్టపరిహారం ప్రభుత్వాలను కోరాలే గాని హైడ్రా పై నిందలు వేసి ఆక్రమణదారులను కాపాడే ప్రయత్నం చేస్తే భవితరం క్షమించదని వారు పేర్కొన్నారు.